మన

# క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

## నేటిమాట

అన్నింటినీ మించిన నేరం అన్యాయంతోనూ, అక్రమంతోనూ రాజీ పడటమే. -??

-నేతాజీ



Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :34 | శుక్రవారం , 03 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-

# రేవంత్ సర్కార్ భారీ కుంభకోణం

- 2 రోజుల్లో బయటపెడుతా
- కుంభకోణాలకు సంబంధించి ఆధారాలు దొరికాయి
- గతేడాది అంతా ఎగవేతల నామ సంవత్సరం
- కొత్త ఏడాది అన్న హామీలు నెరవేర్చాలి
- వంద రోజుల్లో రైతు భరోసా ఇస్తామని.. ఇప్పుడు కమిటీల పేరుతో కాలయాపన
- రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని ఏగోట్టారు
- రైతు భరోసా డబ్బులు కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు దాచారా
- రైతు భరోసాకు దరఖాస్తులు తీసుకోవడం మోసం చేయడమే
- కౌలు రైతులకు రూ.35 వేల కోట్లు బకాయి పడ్డ ప్రభుత్వం
- రైతు భరోసాకు కావలసింది 46 వేల కోట్లు అయితే బడ్జెట్‌లో 15 వేలే కోట్లే కేటాయించారు

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి



2 లో

# బీసీ సభ, అనుమతి కోసం కమిషనర్‌కి కవిత ఫోన్



2 లో

హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కి ఎమ్మెల్సీ కవిత ఫోన్ చేశారు. శుక్రవారం ఇందిరా పార్క్ బీసీ సభ కు అనుమతి ఇవ్వాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సభను తలపెట్టామన్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఎమ్మెల్సీ కవిత నివాసానికి చేరుకున్న భారీగా చేరుకుంటున్నారు బిసి సంఘాల నేతలు.. సావిత్రి పూలే జయంతి రోజున తలపెట్టిన బిసి మహా సభకు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రభుత్వం తీరుపై బిసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని.. రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నీరంకుశత్వం ఎందని ప్రభుత్వ తీరును తీవ్రంగా బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

# ఏపీ క్యాబినెట్ భేటీ..

## పలు కీలక నిర్ణయాలు



ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా 14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

### మెట్రో ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

అమరావతి,02 జనవరి (టీజీ 24): విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఏపీ నచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చించారు.

2 లో

# సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా

- ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- 4న జరిగే కేబినెట్ భేటీ
- కేబినెట్ భేటీలో ఈ పథకం అమలు, మార్గదర్శకాలపై తుది నిర్ణయం
- జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరణ
- అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగుభూముల గుర్తింపు
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా వ్యవసాయ కమిషన్ ఏర్పాటు
- రైతు వేదికలను ఉపయోగించుకోవాలి
- పంటల బీమా పథకం కింద ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది




న్యూస్ డెస్క్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై గురువారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై.. రైతు భరోసా విధి విధానాలపై చర్చించారు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో ఈ పథకం అమలు, మార్గదర్శకాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ అభిప్రాయపడింది.

### రైతుల నుంచి దరఖాస్తులు..

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగుభూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకూ దరఖాస్తులు తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ధరణి ప్రకారం కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా.. సాగు చేయని భూములు తీసేస్తే కోటీ 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా అందే ఛాన్స్ ఉంది. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా తమ నిర్ణయాలు ఉంటాయని.. ఈ పథకం అమలు చేస్తే రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందనే నమ్మకం ఉందని మంత్రులు పేర్కొంటున్నారు.

కాగా, ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఈ పథకం అమలుపై భేటీ అయ్యింది. ఈ సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారమే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరుతాం. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం రూ.72,659 కోట్లు కేటాయించింది. రైతు రుణ మాఫీ కింద 2 నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించాం.

2 లో

# అలాంటి నిర్మాణాలకు నోటీసులు అక్కర్లేదు.. డైరెక్టుగా కూల్చేయవచ్చు



## :హైడ్రా కమిషనర్

హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రెండ్రోజుల క్రితం హైదరాబాద్ ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో పలు నిర్మాణాలు కూల్చేశారు.

2 లో

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవ్వండి: మంత్రి పొన్నం



హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను బీఆర్ఎస్ ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలో రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు. సిద్ధిపేట జిల్లా కోహెడలో నిర్వహించి కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు.

2 లో

# విచారణకు హాజరుకాలేను,

## ఈడీకి లేఖ రాసిన ఐఏఎస్ అరవింద్ కుమార్



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నేడు అనగా జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది.

2 లో

# విద్యార్థినిల బాత్రూంల్లో కెమెరాలు!

- సీఎంఆర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్రూమ్‌లో కెమెరా
- 300 వీడియోలు తీశారని అనుమానాలు.!
- బయటి నుంచి కెమెరా పెట్టినట్టుగా అద్దంపై గుర్తులు
- రెండుమూడు చోట్ల కెమెరాలు పెట్టినట్టుగా విద్యార్థినిల ఆరోపణ
- ఎమ్మెల్యే మల్లారెడ్డే బాధ్యత వహించాలని విద్యార్థినుల డిమాండ్
- 5 హాస్టల్ సిబ్బంది అరెస్ట్
- మదత్తు తెలిపన విద్యార్థి సంఘాల నాయకులు
- ఈ ఘటనపై కాలేజీ యాజమాన్యం మౌనం

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు హాస్టల్‌లో కెమెరాల వివాదం ఇంకా కళ్లముందు కదలాడుతుండగానే మరో షాకింగ్ సీన్ తెరపైకి వచ్చింది. ఈసారి ఇలాంటి ఘటన జరిగింది హైదరాబాద్ శివారులోని కాలేజ్ హాస్టల్‌లో.. మేడ్చల్ జిల్లా కండ్లకోయ %జవీ=% కాలేజీలోని లేడీస్ హాస్టల్‌లో కొందరు కెమెరాలు పెట్టారనే న్యూస్ ఇప్పుడు షేక్ చేస్తోంది..



**కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్రూమ్ వెంటిలేటర్‌పై అనుమానాస్పద గుర్తులు.. 300 వీడియోలు తీశారని అనుమానాలు.!**

మేడ్చల్ జిల్లా కండ్లకోయ CMR ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినులు ఆందోళనకు దిగారు. హాస్టల్‌లో తమకు భద్రత కరువైందంటూ ఆరోపిస్తున్నారు. బాత్‌రూమ్‌లో వీడియోలు తీశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో క్యాంపస్ దగ్గర పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు ఏడుగురని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి నుంచి 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రేపటి వరకు చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరిక జారీ చేశాయి. 31న సెలబ్రేషన్స్‌లో భాగంగా హాస్టల్‌లో డీజే ఏర్పాటు చేశారు.

5లో



2లో

**కేసీఆర్ ఫ్యామిలీ జైలుకే.. కడియం శ్రీహరి హాట్ కామెంట్స్**



3లో

**కలకలం రేపుతున్న పోలీసుల ఆత్మహత్యలు.. మరో కానిస్టేబుల్ సూసైడ్**




7లో

**రోహిత్ శర్మ రిటైర్ అయినా ఆశ్చర్యం లేదు: రవిశాస్త్రి**



**ఆస్ట్రేలియా ప్రధానిని కలిసిన టీమ్ ఇండియా.. వీడియో షేర్ చేసిన బీసీసీఐ**

7లో



8లో

**కాంచన-4లో నాయికగా పూజాహెగ్డే**

# మెట్రో ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రెండు నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణంపై చర్చించారు.విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డీపీఆర్‌లు ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులపై ప్రదర్శన ఇచ్చారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం ఏపీలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. 2017 వరకు వందశాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించే విధానం లేదని... అయితే 2017 పాలసీ ప్రకారం వందశాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్‌కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు.రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయని చెప్పారు. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఆ చట్ట ప్రకారమైనా...లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.రెండు చోట్ల డబుల్ డెక్కర్ ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నం, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు.హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుందని చెప్పారు.

విశాఖపట్నంలో మొదటి స్టేజ్‌లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. ఇప్పటికే ఈ తరహా మోడళు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంతో త్వరితగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. నాలుగేళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలని ఆదేశించారు. ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో సీఎం చంద్రబాబు పలు కీలక విషయాలపై చర్చించారు.ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

# కేసీఆర్ ఫ్యామిలీ జైలుకే..

## కడియం శ్రీహరి హాట్ కామెంట్స్



న్యూస్ డెస్క్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ నేత, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ కుటుంబం పెద్ద మొత్తంలో వనరులను దోచుకుందని ఆరోపించారు. కొత్త రకమైన అవినీతికి పాల్పడ్డారన్నారు. మీ కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని కేసీఆర్‌ను ప్రశ్నించారు.

లిక్కర్ కేసులో ఇరుక్కుని కేసీఆర్ కూతురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీహార్ జైల్లో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. మరోవైపు, ఫార్ములా ఈ కేసులో రేపో మాపో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లబోతున్నారని కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీశ్ రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చేశారని మండిపడ్డారు.

కల్వకుంట్ల కేసీఆర్ కుటుంబమంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు కడియం శ్రీహరి. మీరు నిజాయితీపరులైతే మీపై ఇన్ని కేసులు ఎందుకు నమోదవుతాయని కేసీఆర్ కుటుంబాన్ని ప్రశ్నించారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీసీ సభ అనుమతి కోసం కమిషనర్ కి కవిత ఫోన్



హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కి ఎమ్మెల్సీ కవిత ఫోన్ చేశారు. శుక్రవారం ఇందిరా పార్క్ బీసీ సభ కు అనుమతి ఇవ్వాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సభను తలపెట్టామన్నారు.పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఎమ్మెల్సీ కవిత నివాసానికి చేరుకున్న భారీగా చేరుకుంటున్నారు బిసి సంఘాల నేతలు.. సావిత్రి పూలే జయంతి రోజున తలపెట్టిన బిసి మహా సభకు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రభుత్వం తీరుపై బిసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని.. రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నీరంకుశత్వం ఎందని ప్రభుత్వ తీరును తీవ్రంగా బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించినప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పింది. ఇప్పుడు డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని తెలంగాణ జాగృతి సంస్థ ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహించేందుకు సిద్ధమైంది. సెంట్రల్ జోన్ డీసీపీ కార్యాలయం వద్ద అనుమతి జాగృతి, బీసీ సంఘాల నాయకులు ఎదురు చూసినా ప్రయోజనం లేకపోయింది.

ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత విమర్శిస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు.

# ఏపీ క్యాబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి,02 జనవరి (క్రాంతి న్యూస్ ): నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది.

**పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటు**

పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, రామ్మోహన్, నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలాంటి నిర్మాణాలకు నోటీసులు అక్కర్లేదు.. డైరెక్టుగా కూల్చేయవచ్చు: హైడ్రా కమిషనర్



హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రెండ్రోజుల క్రితం హైదరాబాద్ ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో పలు నిర్మాణాలు కూల్చేశారు. నోటీసులు జారీ చేసి కనీసం 24 గంటలు కూడా గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. హైడ్రా కూల్చివేతలను సవాల్ చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో డిసెంబర్ 31న లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు.

కాగా, హైడ్రా కూల్చివేతలపై తాజాగా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక కామెంట్స్ చేశారు. చెరువుల్లోని ఆక్రమణలను జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించొచ్చునని చెప్పారు. రాత్రికి రాత్రికి చెరువులను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు. ఖాజాగూడ రహదారికి ఇరువైపులా ఉండే తౌటోనికుంట, భగీరథమ్మ చెరువుల్లో చేపట్టిన కూల్చివేతలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆక్రమణదారులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జలవనరుల సంరక్షణ, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాల్సిన ఆవశ్యకతను స్పష్టం చేస్తూ.. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు.

# సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి

110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేశాం. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుంది. 2023 – 24 ఏడాదికి ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లు విడుదల చేయగా.. రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తంగా రూ.133.5 కోట్లు విడుదల చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌గా ప్రభుత్వం చెల్లిస్తుంది. అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా జిల్లాల వారీగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించాం.' అని భట్టి పేర్కొన్నారు.

# వెలుగులోకి భారీ కుంభకోణం బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్,02 జనవరి క్రాంతి న్యూస్ ): రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయని.. మరో రెండు రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ అవినీతి కుంభకోణాన్ని బయట పెట్టబోతున్నట్టు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుంభకోణాలకు సంబంధించి తనకు చాలా ఆధారాలు దొరికినట్టు చెప్పుకొచ్చిన మహేశ్వర్ రెడ్డి.. వాటిల్లో మంత్రుల హస్తాలు కూడా ఉన్నాయని ఆరోపించారు. పూర్తి ఆధారాలతో అన్ని వివరాలు బయట పెడతామని కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ.. ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. గతేడాది అంతా ఎగవేతల నామ సంవత్సరంగా ముగిసిందని.. కనీసం కొత్త ఏడాదైనా ఇచ్చిన హామీలను గుర్తు తెచ్చుకుని నెరవేర్చాలంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌కు మహేశ్వర్ రెడ్డి సూచించారు.

వంద రోజుల్లో రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి.. ఏడాది పూర్తయినా అమలు చేయకుండా ఇప్పుడు కమిటీల పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ సమయం వృథా చేస్తోందని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఖరీఫ్‌లో రైతు భరోసా ఇవ్వలేదని గుర్తు చేసిన మహేశ్వర్ రెడ్డి.. ఇప్పుడు రబీ సీజన్‌లో అయినా ఇస్తారా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని మాట ఇచ్చారని.. ఆ మాట ఇచ్చి కూడా డిసెంబర్ 28తో ఏడాది పూర్తయిందని గుర్తు చేశారు.

రైతు భరోసా ఇవ్వకుండా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను ఎవరు అడ్డుకుంటున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఆ డబ్బులు మరెవరికైనా కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు దాచారా అంటూ నిలదీశారు. రైతు భరోసాపై కమిటీ ఏర్పాటు చేసి 15 రోజుల్లో నివేదిక ఇస్తామని.. 4, 5 నెలలు దాటినా విధివిధానాలు ఎందుకు ఇవ్వలేకపోయిందన్నారు. జనవరి 04న జరగనున్న కేబినెట్ భేటీలో అయినా రైతు భరోసాపై చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు.. రైతు భరోసాకు సంబంధించి 3 రోజుల పాటు దరఖాస్తులు తీసుకుంటామని కాంగ్రెస్ చెప్పడం అన్నదాతలను మోసం చేయడమేనని చెప్పుకొచ్చారు. ఇప్పటికే గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని.. అదే రీతిలో రైతు భరోసా ఇవ్వకుండా.. విధివిధానాలు ఏంటో చెప్పకుండా కాలం వెళ్లదీస్తే ఎలా అని నిలదీశారు. రైతు భరోసాతో పాటు కౌలు రైతులకు ఇవ్వాల్సిన మొత్తం రూ.35 వేల కోట్లు కాంగ్రెస్ బకాయి పడిందన్నారు.

రైతు భరోసా ఇవ్వాలంటే ఒక్క సీజన్‌కు రూ.23 వేల కోట్లు అవసరమని.. ఇక 2 సీజన్లకు కలిపి రూ.46 వేల కోట్లు బకాయి పడిందని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కానీ సర్కార్ బడ్జెట్‌లో మాత్రం రూ.15 వేలే కేటాయించిందని తెలిపారు. మిగతా సొమ్ము ఎలా ఇస్తారో కాంగ్రెస్ సర్కార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు కూడా ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పారని.. దానికి సంబంధించి కూడా కేబినెట్ భేటీలో తేల్చాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవ్వండి మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

అంతకుముందు హుస్నాబాద్ మండల కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేస్తూ.. "స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి. గౌరవెల్లి కాలువలు పూర్తి చేసి పొలాలకు సాగు నీరు అందిస్తాం. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి ఇప్పటికే మంజూరు అయినా పనులకు త్వరలోనే శంఖుస్థాపన చేస్తాం. గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలి. ఇళ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో ఎవరి జోక్యం ఉండదు" అని అన్నారు.



# విచారణకు హాజరుకాలేను, ఈడీకి లేఖ రాసిన ఐఏఎస్ అరవింద్ కుమార్

హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నేడు అనగా జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు.

విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది.


కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.



విలేకరులు కావలెను..
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్: 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com

# కలకలం రేపుతున్న పోలీసుల ఆత్మహత్యలు.. మరో కానిస్టేబుల్ సూసైడ్

హైదరాబాద్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 36 ఏళ్ల పోలీసు కానిస్టేబుల్ బుధవారం మలక్‌పేట పోలీసు పరిధిలోని అస్మాన్‌ఘా ప్రాంతంలోని తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు జనావత్ కిరణ్‌గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లినప్పుడు కిరణ్ తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు కిరణ్ ఫ్యాన్‌కు వేలాడుతూ ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు.



ఆత్మహత్యకు కుటుంబ సమస్యలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

కాగా ఇటీవల కాలంలో తెలంగాణలో పోలీసుల ఆత్మహత్యలు పెరిగాయి. గడిచిన నెల రోజుల్లో ఐదుగురు పోలీసులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నివసించే హెడ్‌కానిస్టేబుల్ సాయికుమార్ (50) కొల్చారం పోలీస్ స్టేషన్‌లోని ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటకు చెందిన 17వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ బండారి బాలకృష్ణ (34) ఆన్‌లైన్ మోసం కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట మహిళా కానిస్టేబుల్ శ్రుతి డిసెంబర్ 26న చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. డిసెంబర్ 2వ తేదీన ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీశ్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# తెలంగాణ



# సీఎంఆర్ కాలేజీ అమ్మాయిల బాత్రూంలో కెమెరాలు రంగంలోకి దిగిన మహిళా కమిషన్ మేడ్చల్ ఏసిపికి కీలక ఆదేశాలు

మేడ్చల్ ,02 జనవరి (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ నగర శివారు కండ్లకోయలోని మాజీ మంత్రి మల్లారెడ్డి కి సంబంధించిన సీఎం ఆర్ ఇంజనీరింగ్



క్యాంపస్ లోని అమ్మాయిలు హాస్టల్లోని బాత్రూంలో కెమెరాలు పెట్టి సీక్రెట్ గా వీడియోలు తీశారు అంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు ఈ విషయం వెలుగులోకి రావడంతో విద్యార్థుల తో పాటు విద్యార్థి సంఘాలు కూడా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగగా ఈ వ్యవహారంపై తెలంగాణ మహిళా కమిషన్ స్పందించింది అయితే ఈ వ్యవహారంలో ఇస్తూపోయే విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి విద్యార్థులు ఆందోళనకు దిగడంతో కాలేజీ దగ్గర రాత్రి సమయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు ఈ మేరకు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక విషయాలను వెల్లడించారు హాస్టల్లోని వంట సిబ్బంది ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు విద్యార్థులు ఆరోపించడంతో పాటు మెస్ లో పనిచేస్తున్న వ్యక్తులు మాత్రమే లోపలికి వచ్చే అవకాశం ఉండడంతో ఆ కోణంలో విచారణ చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారికి సంబంధించిన 12 సెల్ ఫోన్ లను సీజ్ చేశామని తెలిపారు ఇప్పటివరకు ఎలాంటి అశ్లీల వీడియో లు లభించలేదని చెప్పుకొచ్చారు ఈ ఘటనలో విద్యార్థుల స్టేట్మెంట్ ప్రకారం హాస్టల్ బాత్రూంలో వెంటీ లెటర్ ల నుండి వీడియోలు తీశారని ఈ విషయం వార్డెన్ కూడా చెప్పామని విద్యార్థులు చెబుతున్నారు కానీ హాస్టల్ వార్డెన్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి తమపైనే అసభ్యకరంగా మాట్లాడారు అని ఈ సీక్రెట్ వీడియోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తే తమ పరిస్థితి ఏంటని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ వ్యవహారంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు



# నీ తాటాకు చప్పుళ్లకు భయపడను...

## నీ అక్రమాలను వెలికితీస్తూనే ఉంటా - జర్నలిస్టు క్రాంతి

లోల్లాయి మల్లి అలియాస్ తీన్మార్ మల్లన్న.. అలియాస్ చింతపండు నవీన్.. వీడి గురించి మాట్లాడడం కూడా టైమ్ వేస్ట్.. కానీ కొన్ని నిజాలు ప్రజలకు తెలియజేయాలి కాబట్టి మాట్లాడాల్సి వస్తుంది..

పొద్దున లేస్తే తన యూట్యూబ్ చానెల్ లో శుద్ధ పూస మాటలు చెపుతూ... తనది అంగీ లాగు సిద్దాంతం అని, హుజూర్ నగర్ బై ఎలెక్షన్స్ లో పోటీ కోసం మీరు ఖర్చు పెట్టె చాయి పైసలు వేయండి అన్న అని ఆడుకున్న లోల్లాయి మల్లిగాడు కేవలం 5 సంవత్సరాలలో వందల కోట్లు ఎలా సంపాదించాడు? 6 కార్లతో పాటు ఒక ప్రీమియం 3 %ఎష్ట్రన% ఫ్లాట్, విల్లా, మామిడి తోట.. ఇవన్నీ ఎలా సంపాదించాడు? తన యూట్యూబ్ చానెల్ ముసుగులో బ్లాక్ మెయిల్ దందాలు చేస్తూ ఎక్స్టార్షన్ కి పాల్పడుతూ వందల కోట్లు వెనకేసుకొని.. నేడు నీతులు చెపుతున్నారు.

వీడి మాటలు వింటే ఊసరవెల్లి కూడా తలదించుకుంటుంది. ఒకసారేమో నాది అంగీ లాగు సిద్దాంతం అంటాడు. ఒకసారి చాయి పైసలు ఇవ్వండి అని అడుకుంటాడు. నీ దగ్గర అన్ని కార్లు ఎలా వచ్చాయి అని అడిగితే Q News తనది కాదని, కేవలం తాను అందులో పనిచేస్తున్నాని అభిమానంతో తనకు కార్ కొనిచ్చారు అని చెపుతుంటావ్. %ఒ9, ౘఒ% లాంటి పెద్ద మీడియా సంస్థలు కూడా వాళ్ళ దగ్గర పని చేసే ఎంప్లాయ్ కి XUV కార్లు కొనిచ్చిన దాఖలాలు లేవు, వీడి లొట్ట పీసు యూట్యూబ్ చానెల్ యాజమాన్యం %శఖఒ% కారు కొనిచ్చిందా? ఎవడి చెవిలో పూవులు పెడుతున్నావ్?

అరె మల్లిగా నీ ఆస్తులు ఎలా పెరిగాయి అంటే పెట్టిన ఒక ఏడాదిలోనే Q News చానెల్ బ్రేక్ ఈవెన్ అయ్యింది. మొదటి ఏడాదిలోనే కోటి రూపాయలు వచ్చాయి అని డబ్బాలు కొడుతున్నాడు. మరి మల్లిగా నిజంగా కోటి రూపాయలు వస్తే దానికి టాక్స్ ఎంత కట్టావ్? చూపిస్తావా? పోదామా ఇన్కమ్ టాక్స్ ఆఫీసుకి? వస్తవ నాతో? చానెల్ నీది కాదు అంటావ్ కదా.. మరి ఆ యూట్యూబ్ చానెల్ ఓనర్లు ఎవరు చెప్పగలవా? మొదటి ఏడాదిలోనే కోటి రూపాయలు వస్తే అది యాజమాన్యానికి వెళ్తుంది కదా.. నీకు కేవలం జీతం ఇస్తారు కదా.. ఎంత జీతం నెలకు లక్ష రూపాయాలా? నెలకు లక్ష రూపాయలు వేసుకున్నా, ఈ 5 సంవత్సరాలలో అన్ని ఖర్చులు పోను నీకు మిగిలేదు కేవలం 10 లక్షలు.. కానీ నీ ఆస్తులు కోట్ల రూపాయలు ఎందుకు పెరిగాయి? 6 కార్లు ఎలా కొనగలిగావు.. విల్లా ఎలా కదుతున్నావు? మామిడి తోట ఎలా కొన్నావు? ఉందా సమాధానం నీ దగ్గర?

ఇవ్వన్నీ మాట్లాడితే క్రాంతి నోరు మూయించాలి అని నీ గుండాలతో దాడులు చేయిస్తావా? ఒక వైపు నీ యూట్యూబ్ చానెల్ లో భౌతిక దాడులకు వ్యతిరేకం అని శుద్ధ పూస మాటలు చెపుతూ..

KR TV క్రాంతి మీద దాడి జరిగితే నాకు సంబంధం లేదు అని పబ్లిక్ బెదిరిస్తావా?

నీ బ్లాక్ మెయిల్ దందాలు, నీ అక్రమ ఆస్తులు, ఒకసారి దళిత బహుజన వాదాన్ని ఎత్తుకొని దళితులను మోసం చేశావ్, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకొని బీసీలను మోసం చేయాలని చూస్తున్నావ్ అని ప్రశ్నిస్తుంటే తట్టుకోలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నావ్. ఒకసారి నా ఆఫీసులోకి నీ గూండాలు పంపించి దాడి చేయించే ప్రయత్నం చేశావ్. సకాలంలో పోలీసులు వచ్చేసరికి పలాయనం చిత్తగించారు.

ఒరేయ్ మల్లిగా నీ మీద 90 కేసులు ఉన్నాయి.. అందులో దాదాపు అన్ని బ్లాక్ మెయిల్, ఎక్స్టార్షన్ కి సంబంధించినవే. నువ్వారా నీతి నిజాయితీల గురించి మాట్లాడేది.. ఈ రోజు అంటున్నావ్ కాదా నా మీద దాడి జరిగితే నీకు సంబంధం లేదు అని.. నీ గుండాలతో దాడి చేయించాలని చూస్తున్నావ్.. నీ బెదిరింపులకు నేను బయపడ.. నీ అక్రమాలను బయట పెడుతూనే ఉంటా

# ఆర్యవైశ్య నిత్యన్న దాన సత్రం కు అన్నదానం నిమిత్తం రూ 75,116 సత్రం ట్రస్ట్ విరాళం



**విరాళం అందజేసిన సంకా నాగేశ్వరరావు**

భద్రాచలం,02 జనవరి (క్రాంతి న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ సంకా నాగేశ్వరరావు (నాగయ్య), వజ్రమ్మ దంపతులు వారి కుమారులు కోడలు మనుమరాళ్లు శ్రీ సర్వేశ్వరరావు ,శ్రీమతి రమా చిరంజీవులు ప్రదీక్ష అద్వైత, ప్రదీప్త ఆరాధ్య లు శ్రీ భద్రాచల క్షేత్ర ఆర్యవైశ్య నిత్యన్న దాన సత్రం కు అన్నదానం నిమిత్తం రూ 75,116 సత్రం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీ కంభంపాటి సురేష్ కుమార్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్రం మేనేజర్లు సత్యనారాయణ, చిరునోముల రామకృష్ణ . పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా గిరిజనులకు అన్నదానం....

నెల్లూరు ,02 జనవరి (క్రాంతి న్యూస్ ):నూతన సంవత్సర సందర్భంగా యావత్ దేశం వేడుకలకు దూరంగా ఉన్న సందర్భంగా పట్టణానికి గ్రామాలకు దూరంగా ఉంటున్న యానాదుల తో మమేకమై వారితో కలసి వారి సమస్యలు తెలుసుకుంటూ నెల్లూరు యానాది మహానాడు సభ్యులు ఏఆర్డిఏ సంస్థ బషీర్ సభ్యులు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా యానాది మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతి, యానాది మహానాడు జిల్లా అధ్యక్షుడు పటేల్ నగర్ చౌటూరు సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వీరమ్మ గోపి సింగ్ నాయక్



వరంగల్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): వరంగల్ జిల్లా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వారి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన సంగెం మాజీ జెడ్పీటిసి గుగులోతు .వీరమ్మ గోపి సింగ్ నాయక్

## చిట్టిరామవరం రైతు రోడ్డును పూర్తి చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,02 జనవరి (క్రాంతి న్యూస్ ):కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు చిట్టిరామవరం తండా, రైతు రోడ్డును పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఉపయోగపడే రోడ్డును పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారని అన్నారు. గురువారం నిర్మాణంలో ఉన్న రోడ్డును పరిశీలించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయకుండా చేతులు దులుపుకునే పనిలో పాలకులు ఉన్నారని తెలిపారు. స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని చెప్పి మధ్యలో నిలిపివేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులకు ఉపయోగపడే ఈ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రామవరం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 20 సుజాతనగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1018లను వేరు చేస్తున్న రోడ్డును పూర్తి చేయాలన్నారు. 2000 జనాభా కలిగిన చిట్టిరామవరం తండాకు స్మశాన వాటిక ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. అధికారులు పాలకులు ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

# సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించండి: గిరగాని క్రాంతికుమార్ గౌడ్

తొర్రూర్,02 జనవరి (క్రాంతి న్యూస్ ):హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గిరగాని క్రాంతికుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. జనవరి 3వ తేదీ శుక్రవారం నాడు 'చదువుల తల్లి', 'క్రాంతి జ్యోతి' మాత సావిత్రి భాయి ఫూలే గారి 193వ జయంతిని బీసీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు సంయుక్తంగా ఘనంగా నిర్వహించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గిరగాని క్రాంతికుమార్ గౌడ్ మాట్లాడుతూ, "సావిత్రిబాయి ఫూలే జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. ఆమె భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేస్తూ సాంఘిక సమానత్వానికి కృషి చేసిన మహనీయురాలు. ఆమె జయంతిని ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో నిర్వహించి, విద్యాభివృద్ధి పట్ల అవగాహన పెంచాలి" అని అన్నారు. బీసీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడ ఉన్నా, వారి ప్రాంతంలోనే సావిత్రి భాయి ఫూలే గారికి ఫోటోకు పూలమాల వేసి నివాళు లర్పించాలని, మహిళలకు ఈ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామ్యం కల్పించాలని ఆయన సూచించారు. సావిత్రిబాయి ఫూలే గారి సేవలను గుర్తుచేసుకుని, ఆమె ఆదర్శాలను పాటించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.



## కుత్బుల్లాపూర్ హైదరాబాద్ జీడిమెట్లలో అగ్నిప్రమాదం



కుత్బుల్లాపూర్ ,02 జనవరి ((క్రాంతి న్యూస్ ):హైదరాబాద్ జీడిమెట్ల పిఎస్ పరిధిలోని పారిశ్రామికవాడలో వానీకి కెమికల్ కంపెనీ ముందు ట్రాన్స్ పోర్ట్ లారీలో మంటలు చెల్లరేగాయి దీంతో లారీని పక్కకు ఆపి డ్రైవర్ పరారీ అయ్యాడు లారీ దూలపల్లి వెళ్లే క్రమంలో ఈ సంఘటన జరిగింది పక్కనే ఉన్న మరో వాహనం కూడా మంటలకు పక్షికంగా దెబ్బతిన్నది ఫెవికాల్ మరియు టర్పెంటైల్ ఉన్న వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకున్నారు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారికి ఆంగ్ల నామ నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ...



కుత్బుల్లాపూర్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): కుత్బుల్లాపూర్నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ గారి జన్మదిన సందర్భంగా పులే బొకె ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు వారి తెలుగు వార్త దినపత్రిక వారి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను మరియు పల్లవి కిడ్స్ ప్లే స్కూల్ వారి నూతన క్యాలెండర్లను వారు ఆవిష్కరించారు..

# ఎన్నికల హామీలను నిలబెట్టుకునే జ్ఞానాన్ని చంద్రబాబు నాయుడుకి ప్రసాదించండి.

## ఎన్టీఆర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన వాలంటీర్లు.




అమరావతి-: (క్రాంతి న్యూస్)

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారికి ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకునే బుద్ధిని ప్రసాదించండి.ఎన్నికల వాగ్దానాలను అమలు చేసి హామీలను నిలబెట్టుకునే బుద్ధుని జ్ఞానాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కలిగించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విజయవాడ కృష్ణా హెూటల్ సెంటర్ నందు వాలంటీర్లు ఎన్టీఆర్ విగ్రహాన్ని కడిగి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 2024 ఎన్నికలకు ముందు వాలంటీర్లను కొనసాగిస్తామని వాలంటీర్లకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని,. వాలంటీర్లకు న్యాయం చేస్తామని చెప్పి మా ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినారు.

## జూదం ఆడుతూ పట్టుబడిన యువకులు...

పల్నాడు జిల్లా-:(క్రాంతి న్యూస్)

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి హైవే పక్కన వివేరా రెస్టారెంట్లో జూదమాడుతూ పోలీసులకు పట్టుబడ్డ 13మంది అరెస్ట్,ఆటగాళ్ళ వద్ద నుండి 60,880రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన గ్రామీణ ఎస్.ఐ మోహన్.

## యాపిల్ పండ్ల వ్యాపారం మాటున పక్క రాష్ట్రాల మద్యం తరలింపు వ్యవహారం గుట్టురట్టు...

గుంటూరు జిల్లా-:(క్రాంతి న్యూస్) మినీ లారీలో యాపిల్ పండ్ల చాటున పక్క రాష్ట్రాల మద్యం అమ్ముతూ పట్టుబడిన ముగ్గురు సభ్యుల ముఠామంగళగిరి మానస సరోవర్ వద్ద మాటు వేసి నిందితులను పట్టుకున్న పోలీసులుప్రధాన నిందితులు పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బొడ్డపాటి బాలక్రిష్ణ,ముండ్రు మస్తాన్ రావు,అనపర్తి ఏసోబు ని అరెస్ట్ చేసిన స్పెషల్ ఎక్సైజ్ పోలీసులునిందితులను పట్టుకోవడం కోసం గతంలో అనేక సార్లు మాటు వేసిన ఎక్సైజ్ పోలీసులు చండీగఢ్ ,పంజాబ్ రాష్ట్రాల నుండి గతంలో అనేక సార్లు మినీ లారీలో తెచ్చి అమ్మినట్లు ఉన్నతాధికారుల విచారణలో ఒప్పుకున్న ముఠా కీలక సూత్రధారులు బొడ్డపాటి బాలక్రిష్ణ,ముండ్రు మస్తాన్ రావు.

## వడ్డెర సంఘానికి ...వేముల పాండు పిలుపు! పల్నాడు జిల్లా వినుకొండ నడిబొడ్డున స్వతంత్ర సమరయోధుడు వడ్డెర ఊబన్న విగ్రహావిష్కరణ మహెూత్సవమునకు నరసరావుపేట వేములు పాండు పిలుపు.

పల్నాడు జిల్లా-: నరసరావుపేట (క్రాంతి న్యూస్)

వేముల పాండు మాట్లాడుతూ రేపు జరగబోయే వినుకొండలో వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణకు మన నరసరావుపేట నుంచి వడ్డెర కులస్తులకు ప్రతి ఒక్కరూ ఈ విగ్రహానికి ఆవిష్కరాన్ని పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమానికి ప్రారంభకులు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గారు మరియు పల్నాడు జిల్లా పార్లమెంటు సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయలు గారు మరియు కుల పెద్దలు విచ్చేయుచున్నారు.

మీ. పట్టణ ఒడియ రాజుల సంఘం అధ్యక్షులు వేముల పాండు.

# సరిమెల్ల సన్నిధి దీ సాధారణ మరణం కాదు ప్రభుత్వ హత్య


### విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఒక నిండు ప్రాణం బలిగొన్న సంతగుడిపాడు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయండి

### బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు



పల్నాడు జిల్లా-:( క్రాంతి న్యూస్)

పలనాడు జిల్లా. చర్ల మండలం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సరిగల్ల సన్నిధి పరీక్షల టైములో ఆరోగ్యం బాగోలేదు నేను ఇంటికి వెళ్తానని అక్కడున్న ప్రిన్సిపాల్ అయిన బాలశౌర్య గారిని వారి తల్లిదండ్రులు బతిమలాడినా సరే ఇంటికి పంపించకుండా వైద్యం చేయించకుండా నిర్లక్ష్యం వహించారు పరీక్షలు పూర్తయ్యే టైం కి పూర్తిగా క్షీణించి కామెర్ల వ్యాధి అలుముకొని సరే బ్రో అవయవాలండి పాడైపోయిన ఘటన ఆ కుటుంబ సభ్యులతో కలిసి మేము కలెక్టర్ గారికి ఎస్పీ గారికి అలాగే ఆ కుటుంబ సభ్యులు నారా లోకేష్ గారికి పవన్ కళ్యాణ్ గారికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి అర్జీలు పెట్టిన సరే ఎవరు పట్టించుకోలేదు పలనాడు జిల్లా కలెక్టర్ గారు ఈ ఘటనపై విచారణ చేయమని డీఈవో గారికి చెప్పగా డీఈవో గారు ఎంఈఓ గారిని పంపించి ఉన్



# ఆంధ్ర

# 68 లక్షలుCM రిలీఫ్ ఫండ్

## చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు..

పల్నాడు జిల్లా-: వినుకొండ (క్రాంతి న్యూస్)



అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలను ప్రభుత్వం CM రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు అన్నారు. వినుకొండ చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 31 మంది లబ్ధిదారులకు ? 68 లక్షల CM రిలీఫ్ ఫండ్ చెక్కులను జీవీ గారి చేతుల మీదుగా అందజేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం నిర్లక్ష్యానికి గురైందని, CM చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆరోగ్యశ్రీ తిరిగి పునర్జీవం పోసుకొని పేదలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు గారు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో మరోసారి భూప్రకంపనలు



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో మరోసారి భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రేపాయి, ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. గత నెల 21, 22 తేదీల్లో ముండ్లమూరు మండలంలోని శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. గురువారం కూడా ఇదే మండలంలోని పలు గ్రామాల్లో భూ ప్రకంపనలు గ్రామస్థులను ఆందోళనకు గురిచేశాయి.

# విశాఖ, విజయవాడలో మెట్రో రైళ్లు..

## ఆ మార్గాల్లో డబుల్ డెక్కర్, సీఎం చంద్రబాబు సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించనున్న మెట్రో రైల్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ సమీక్ష నిర్వహించారు. విజయవాడ, విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించి అధికారులతో సమావేశం నిర్వహించారు. అయితే విజయవాడ, వైజాగ్ నగరాల్లో పలు ప్రాంతాల్లో రోడ్డు ఉన్న చోట డబుల్ డెక్కర్ మెట్రో ఏర్పాటు చేసే అంశంపైనా ఈ సమావేశంలో చర్చించారు. కోల్‌కతాలో నిర్మించినట్లు ఆంధ్రప్రదేశ్‌లోనూ మెట్రో రైలు ప్రాజెక్టులు నిర్మించేలా కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా ఏపీకి మెట్రో ప్రాజెక్టు ఉందని గుర్తు చేశారు.

2017 వరకు 100 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించే విధానం అమలులో లేదని.. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో 16 కిలోమీటర్ల మేర మెట్రో రైలు ప్రాజెక్టుకు 100 శాతం కేంద్ర ప్రభుత్వమే చెల్లించి చేపట్టినట్లు పేర్కొన్నారు. రూ. 8,565 కోట్లతో కోల్‌కతా మెట్రో రైలు ప్రాజెక్టును నిర్మించినట్లు వెల్లడించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు సంయుక్తంగా కోల్‌కతా మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టాయని వివరించారు. ఇప్పుడు కోల్‌కతా తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా మెట్రో రైలు ప్రాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్‌తో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు.

ఇక ఏపీ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట ప్రకారం అయినా.. లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు సాయం చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపనున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇక విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారని తెలిపారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లై ఓవర్.. ఆపైన మెట్రో రైలు వస్తుందని వివరించారు.

విశాఖలో మొదటి దశలో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్ల మార్గంలో గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కిలోమీటర్ల పాటు డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైలు నిర్మాణం జరగనున్నట్లు తెలిపారు. ఇక విజయవాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ తరహా డబుల్ డెక్కర్ మెట్రో రైలు మోడళ్లు వివిధ నగరాల్లో పరుగులు తీస్తున్నాయని సీఎం చెప్పారు. అందుకే ఏపీలో కూడా ఇలాంటి తరహా మెట్రో రైలు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా సంప్రదింపులు జరిపి.. మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రానున్న 4 ఏళ్లలో విజయవాడ, విశాఖ రెండు నగరాల్లో ప్రజలకు మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని పెట్టుకుని పనిచేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఏపీలో విద్యార్థులకు గుడ్‌న్యూస్.

## "తల్లికి వందనం" కింద రూ.15 వేలు, ముహూర్తం ఫిక్స్




ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది అమలు చేయాల్సిన పథకాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. తాజాగా ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత రాష్ట్రంలో పాలనా పరమైన అంశాలపై మంత్రులతో మాట్లాడారు. ఇక విద్యార్థులకు అందించే తల్లికి వందనం పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేయాలి అనేదానిపై కూలంకషంగా చర్చించి.. ముహూర్తం ఫిక్స్ చేశారు. తల్లికి వందనం పథకంతోపాటు రైతులకు అందించే అన్నదాత సుఖీభవ.. మత్స్యరకారులకు హాలిడే సమయంలో అందించే ఆర్థిక సహాయంపైనా మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ముచ్చటించారు. కొత్త ఏడాదిలో రాష్ట్రంలో అమలు చేయాల్సిన పథకాలకు సంబంధించి.. మంత్రివర్గ సమావేశం తర్వాత చర్చించారు.

ఏపీ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ కేబినెట్ భేటీలో 14 అంశాలపై చర్చించిన మంత్రులు.. ఆమోద ముద్ర కల్పించారు. ఆ తర్వాత పాలనా అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు కాసేపు మాట్లాడారు. 2025 ఏడాదిలో అమలు చేయాల్సిన వివిధ పథకాలపై వారితో చర్చించారు. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుంచి "తల్లికి వందనం" పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ తల్లికి వందనం పథకం కింద.. అర్హులైన విద్యార్థులకు ఏటా రూ.15 వేలను ప్రభుత్వం చెల్లించనుంది.2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పిన విషయం తెలిసిందే. ఈ తల్లికి వందనం పథకం కూడా సూపర్ సిక్స్ హామీల్లో ఒకటి కాగా.. ఎప్పటి నుంచో ఎదురుచూస్తుండగా.. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఒక్కరికి మాత్రమే ఏడాదికి రూ.15 వేలు ఇస్తారని మొదట ప్రచారం జరిగినా.. చంద్రబాబు ప్రభుత్వం ఆ తర్వాత క్లారిటీ ఇచ్చింది. ఇంట్లో ఎంత మంది చదువుకునే విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద.. ఏటా రూ.15 వేలు అందజేస్తామని స్పష్టం చేసింది..ఇక తల్లికి వందనం పథకంతో పాటు రైతులు, మత్స్యకారులకు ఇచ్చే రూ.20 వేల ఆర్థిక సాయం పైనా మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ జరిపారు. రైతులకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ఇస్తున్న రూ.10 వేలకు.. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. దీంతో రైతులకు ఏటా రూ.20 వేలు అందనున్నాయి. ఇక చేపలు పట్టి జీవితాన్ని సాగించే మత్స్యకారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. వేట నిలిచిపోయిన సమయంలో మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో రూ.20 వేలు చెల్లించే విషయంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఇక కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మంత్రులపై ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు.

KR TV మన క్రాంతి
శుక్రవారం 03 జనవరి 2025

# విద్యార్థినిల బాత్రూంల్లో కెమెరాలు!

మొదటి పేజీ తరువాయి

ఈవెంట్ తర్వాత అమ్మాయిలంతా హాస్టల్‌కు వెళ్లిన టైమ్‌లో బాత్ రూమ్‌లో కెమెరాను గమనించి కంప్లైట్ చేశారు. హాస్టల్ బాత్‌రూమ్ వెంటిలేటర్‌పై చేతిగుర్తులు ఉన్నట్టు గుర్తించారు.. బయటి నుంచి కెమెరా పెట్టినట్టుగా అద్దంపై గుర్తులు ఉండగా.. రాత్రి ఒంటిగంటకు కెమెరాను ఓ విద్యార్థిని గుర్తించింది. రెండుమూడు చోట్ల కెమెరాలు పెట్టినట్టుగా విద్యార్థినిలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సీఎంఆర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్రూమ్‌లో విద్యార్థినుల వీడియోల చిత్రీకరణ కేసులో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. పోలీసులు హాస్టల్ సిబ్బందికి చెందిన 12 ఫోన్లను స్వాధీనం చేసుకుని, ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితులు సుమారు 300 వీడియోలు రికార్డ్ చేసినట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అవి సోషల్ మీడియాలో లీక్ అయితే ఎమ్మెల్యే మల్లారెడ్డే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. బాలికల హాస్టల్ బాత్‌రూమ్‌లో అనుచితంగా వీడియో రికార్డింగ్ చేశారన్న ఆరోపణలతో మేడ్చల్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్‌లో నిన్న ఉద్రిక్తత నెలకొంది.

గర్ల్స్ హాస్టల్‌లోని బాత్రూంలో మొబైల్‌తో వీడియోలు తీశారని ఆరోపిస్తూ విద్యార్థినులు ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలిసి విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. విద్యార్థులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. హాస్టల్‌లోని బాత్‌రూమ్‌లో రహస్యంగా వీడియోలు రికార్డింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు అనుమానించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

హాస్టల్ వంటగదిలో పనిచేసే వ్యక్తులే నిందితులు అయి ఉంటారని విద్యార్థులు ఆరోపించారు. దిగ్భ్రాంతికరమైన వెల్లడి విద్యార్థులను ఆగ్రహానికి గురిచేసింది, న్యాయం కోసం ఒత్తిడి చేయడానికి కళాశాల వెలుపల గుమిగూడింది.సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ ఘటనపై కాలేజీ యాజమాన్యం ఇంకా ప్రకటన విడుదల చేయలేదు. ఇదిలా ఉండగా, భవిష్యత్తులో ఇలాంటి గోప్యతకు భంగం కలగకుండా ఉండేందుకు హాస్టల్‌లో భద్రతను పెంచాలని విద్యార్థులు కోరుతున్నారు.

కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్రూమ్ వెంటిలేటర్‌పై అనుమానాస్పద గుర్తులు.. 300 వీడియోలు తీశారని అనుమానాలు.!

**హాస్టల్ అమ్మాయిల ఆరోపణలు..**

1. రాత్రిపూట లేడీస్ హాస్టల్‌వైపు అబ్బాయిలు వస్తున్నారు
2. హాస్టల్ దగ్గర సరైన సెక్యూరిటీ లేదు
3. లేడీస్ హాస్టల్‌కి, వర్కర్స్ ఉండే ప్లేస్‌కి మధ్య అడ్డుగోడ లేదు
4. కంప్లైంట్ చేస్తే బాధితులనే తప్పుపడుతున్నారు.. ఉద్దేశపూర్వకంగా మేమిచ్చిన ఆధారాల్ని చెరిపేశారు..
5. సరైన మేనేజ్‌మెంట్ లేదు.. సరైన సెక్యూరిటీ లేదు..
6. హాస్టల్‌లో వార్డెన్ సిస్టం కూడా సరిగా లేదు

గతంలోనే తమ సమస్యలపై ప్రశ్నించాం. అయినా సరైన యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేదంటున్నారు అమ్మాయిలు. ఇప్పటికైనా పోలీసులు యాక్షన్ తీసుకోవాలని.. తమకు సరైన న్యాయం జరిగేలా చేయాలన్నారు. వీడియోలు తీసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇక లేడీస్ హాస్టల్ బాత్రూమ్ నుంచి అమ్మాయిల వీడియోలు తీసేరనే వార్తలతో పేరెంట్స్‌లో ఆందోళన మొదలైంది.

# సీ ఎం ఆర్ కాలేజీ ముందు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా

ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా

– సి.ద మేడ్చల్ మల్కాజ్గిరి,02 జనవరి (క్రాంతి న్యూస్ ): మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ కండ్లకోయలో ఉన్న సి.ఎం.ఆర్.ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినీల బాత్రూమ్ లలో గత 3 నెలల నుండి కెమెరాలు పెట్టి ప్రైవేటు వీడియోలు రీకార్డిండ్ చేసి కళాశాలలో సౌకర్యాలు, ఫీజులు గురించి ప్రశ్నిస్తున్న విద్యార్ధీనిలను వీడియోలు బయట పెడతామని బెదిరింపులు పాల్పడుతున్నారు. ఈ ఘటనలు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తుంది.ప్రితిరెడ్డి అనే వార్డెన్ గత 3 నెలలుగా 300 పైగా విద్యార్ధీనిలను కెమెరాలతో చిత్రికరించారు విద్యార్థులు అనుమానం వ్యక్తం చేశారు.వాటిని తమ దగ్గర ఉంచుకోని ప్రశ్నిస్తున్న విద్యార్ధీనిలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ఈ అంశంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. యాజమాన్యం మల్లారెడ్డి, అతని తమ్ముడు గోపాల్ రెడ్డి పాత్ర పైన కూడా విచారణ జరిపించాలని, తక్షణమే వార్డెన్ ప్రితిరెడ్డిని, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.గతంలో ఈ కళాశాలలో అనేక ఫిర్యాదులు ఉన్నాయి. విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అయినా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. లక్షలాది రూపాయలు ఫీజులు పెంచి సౌకర్యాలు కల్పించకుండా, సరైన భోజనం. అందించకుండా అడిగిన విద్యార్థులను బెదిరింపులు చేస్తున్న ఈ యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలి.మహిళా భద్రత గురించి చర్చ జరుగుతున్న ఈ సమయంలో వారికి తెలియకుండా వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని కళాశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థులను వేరే కళాశాలలో తమ చదువులు నష్టపోకుండా చూడాలని కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల కార్యదర్శి కిరణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు భగత్,అజయ్, కార్తీక్,కరుణాకర్, శివ, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ

## క్యాలెండర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



పాల్వంచ,02 జనవరి (క్రాంతి న్యూస్ ):సొసైటీ ఏర్పడిన సందర్భంగా తొలిసారి 2025 నూతన సంవత్సర సందర్భంగా 44 మంది సభ్యులతో కూడిన క్యాలెండర్ను రూపొందించడం గురువారం రోజు కలెక్టర్ చేతుల మీదగా ఆవిష్కరణ చేశారు. క్లబ్ సభ్యులందరూ కలెక్టర్కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు అందజేసి శాలువాతో సత్కరించారు. కలెక్టర్ క్యాలెండర్ ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ గారు ఈ సంవత్సరం జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భద్రాచలంలో గిరిజన సాంప్రదాయాలకు సంబంధించిన హాట్స్ను ఏర్పాటు చేయడం శుభదాయకమని చాలా కృషి చేస్తున్నారని కలెక్టర్ కు క్లబ్ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డొంకన.చంద్రశేఖర్ ఆకుల రఘు ,మచ్చ సురేష్, దామర ఆదినారాయణ, శనగ మల్లేష్, కోలే దామోదర్ రావు, పోతుగంటి రాంప్రసాద్, సాల్వేరు ప్రభాకర్, ఎడారి రమేష్, చవ్వ సంతోష్. తదితరులు పాల్గొన్నారు



# ఈ రోజు గౌరవ రవాణ శాఖ మరియు బి.సి సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి క్యాంపు ఆఫీసులో,

హాసన్ పర్తి,02 జనవరి ( క్రాంతి న్యూస్ ):జిల్లా కలెక్టర్ కార్యాకయంలో మరియు పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రావీణ్య గారు మరియు పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా , ఉప రవాణా కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల తొమ్మిది ఆంశాలపై రూపొందించిన హనుమకొండ జిల్లాకు

సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేసారు.ఈ రోడ్డు భారత మాసోత్సవాల నినాదం “పర్వః” అంటే భద్రత. మన జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రమాదాలకు ఎక్కువ కారణాలైన ఈ క్రింది తొమ్మిది ఆంశాలపైన ప్రజలలో అవఘహన కల్పించి వాటినీ కచ్చితంగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల జిల్లా ప్రజలను కోరుతున్నారు

ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ అడ్మిన్ రవి,ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఏసీపీ సీసీఆర్‌బీ డేవిడ్ రాజు, రమేష్ రాథోడ్, కిషోర్ బాబు ఎం.వి.ఐ లు, ఉదయ్ మరియు శ్రావ్య ఎ.యం.వి.ఐ లు రోడ్డు భద్రత ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సీతా రెడ్డి, నవీన్ మరియు ఇతరులు పాల్గొన్నారు

1. వేగం
2. మద్యం తాగి వాహనం నడపడం
3. దృష్టి మరల్చి డ్రైవింగ్ చేయడము
4. అలసట వల్ల
5. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన
6. ప్రమాదకరమైన డ్రైవింగ్
7. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడము
8. హెల్మెట్ ధరించడము
9. సీటు బెల్ట్ ధరించడము



మొదటి ఏడు కారణాల వల్ల

వల్ల ప్రమాదములను నియంత్రించి జరుగకుండా చూడాలని అందరు ప్రతిజ్ఞ చేసి పాటించాలని కోరుచున్నాము, అలాగే ప్రమాదములు జరిగినప్పుడు రక్షణ కోరకు ఎల్లప్పుడు హెల్మెట్ మరియూ సీటుబెల్ట్ ధరించాలని అంధరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

# అందరు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలి.

## చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్



చెన్నరావుపేట,02 జనవరి (క్రాంతి న్యూస్ ): ఈరోజు వరంగల్ జిల్లా, లింగగిరి గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్ మరియు యు.బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ఆర్.బి.ఐ. సహకారంతో లింగగిరి గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరల పైన శ్రీ ధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం గ్రామ ప్రజలకు చాలా శ్రేయస్కారం. ఇప్పుడున్న సమాజంలో సైబర్ నేరాలు మిత్తిమీరిపోయాయి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారు. యువత మాత్రమే కాకుండ సమాజంలో చాలావరకు కొందరు నష్టపోతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోవద్దు మరియు ఆర్..బి.ఐ. మరియు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అందరు తప్పకుండ సధ్వినియోగం చేసుకోగలరని ఆయన అన్నారు. అనంతరం ఎఫ్.ఎల్. సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిద్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్.బి.ఐ. బ్యాంక్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సి. సి. కిరణ్ కుమార్, ఎం.పి.ఎస్. ప్రధానొపాద్యాయులు కట్టస్వామి, ఆర్. పి. సునంద, ఎస్.ఎచ్ జి. మహిళ సంఘ ప్రతినిధులు దేవేంద్ర, భవాని, పార్వతి, రైతు సంఘ అధ్యక్షులు వీరన్న, యువజన కార్యదర్శి వేణు, నవీన్, ఎస్..బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కలెక్టర్ ని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మర్యాదపూర్వకంగా కలిసి కిషోర్ శివరాం నాయక్

## రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచిగా పోటీకి సిద్ధం గా ఉన్న గూగులోత్ కిషోర్ శివరాం నాయక్



బూర్గంపాడు,02 జనవరి (క్రాంతి న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేసి పాటిల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సారపాక యువకిశోరం గుగులోతు కిషోర్ శివరాం నాయక్ రాబోయే ఎన్నికల్లో యువ నాయకుడు సర్పంచ్ గా పోటీ చేస్తున్న తరుణంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ఎన్నికల్లో పోటీకి దిగుతున్నట్లు పేర్కొన్న యువకిశోరం. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పాల్వంచ డివిజన్ డి.ఎస్.పి సతీష్ కుమార్ సీఐ వినయ్ కుమార్ ని బూర్గంపాడు మండలం ఎస్సై రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన యువనేత కిషోర్ నాయక్ . మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కిషోర్ నాయక్ . డి.ఎస్.పి సతీష్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా సర్పంచుగా నిలపడుతున్నందుకు మా సహకారాలు ఇంకెప్పుడు ఉంటాయని అన్నారు సారపాక పంచాయతీలో ప్రజల్లో ఎంతో పేరు తెచ్చుకోవాలని డీఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.ఆయనతోపాటు ఇంగువ రమేష్ , నాగిరెడ్డి , ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంగం టి పి యు ఎస్ భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య క్రాంతి



## కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..

హెల్త్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): మన శరీరంలో ఒక్కో అవయవం ఒక్కో ముఖ్యమైన పనిని చేస్తాయి. అలాగే కిడ్నీలు కూడా తమ విధులను నిర్వహిస్తాయి. శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను కిడ్నీలు వడబోస్తాయి. మూత్రం ద్వారా వాటిని బయటకు పంపుతాయి. దీంతో మన శరీరంలో టాక్సిన్లు పేరుకుపోకుండా చూస్తాయి. దీని వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల కిడ్నీలు అనారోగ్యాల బారిన పడుతుంటాయి. దీంతో కిడ్నీ స్టోన్స్ లేదా కిడ్నీ వ్యాధులు వస్తుంటాయి. అయితే పలు రకాల ఆహారాలను తరచూ తింటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని పోషకాలు కలిగిన సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు, సోడియం, పొటాషియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. దీంతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.



క్రాన్ బెర్రీలు..

క్రాన్ బెర్రీలను తినడం వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. క్రాన్ బెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల క్రాన్ బెర్రీలను తింటే సుమారుగా 14 మిల్లీగ్రాముల విటమిన్ సి లభిస్తుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కిడ్నీలపై పడే భారాన్ని తగ్గిస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అలాగే ఆలివ్ ఆయిల్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. 100 గ్రాముల ఆలివ్ నూనెను తీసుకుంటే సుమారుగా 884 క్యాలరీల శక్తి లభిస్తుంది. అలాగే 14 మిల్లీగ్రాముల విటమిన్ ఇ లభిస్తుంది. ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల కిడ్నీల ఆరోగ్యానికి దోహదపడతాయి. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతాయి.

సముద్రపు చేపలు..

సముద్రపు చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. 100 గ్రాముల చేపలను తింటే సుమారుగా 2.3 గ్రాముల మేర ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, 526ఐయూ విటమిన్ డి, 3.2 మైక్రోగ్రాముల విటమిన్ బి12 లభిస్తాయి. దీంతో శరీరంలోని వాపులు తగ్గుతాయి. బీపీ నియంత్రణలోకి వస్తుంది. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా యాపిల్స్‌ను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. 100 గ్రాముల యాపిల్స్‌ను తింటే సుమారుగా 2.4 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. 4.6 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.

వెల్లుల్లి..

వెల్లుల్లిలో సోడియం చాలా తక్కువగా ఉంటుంది. కనుక కిడ్నీలను ఇది ఆరోగ్యంగా ఉంచుతుంది. 100 గ్రాముల వెల్లుల్లిలో 31.2 మిల్లీగ్రాముల విటమిన్ సి, 1.7 మిల్లీగ్రాముల మాంగనీస్ ఉంటాయి. వెల్లుల్లిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. బ్లూబెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అలాగే 100 గ్రాముల బ్లూబెర్రీల్లో 9.7 మిల్లీగ్రాముల విటమిన్ సి, 2.4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని వాపులు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతాయి. దీని వల్ల కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి.

## గుండె జబ్బులకు కారణమయ్యే చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకునేదెలా?



హెల్త్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): గుండెను గుల్లచేసే వాటిలో చెడు కొలెస్ట్రాల్ ఒకటి. అలాగే అధిక రక్తపోటు, సరైన వ్యాయామం, క్రమబద్ధమైన ఆహారం తీసుకోకకపోవడం కూడా గుండె సమస్యలకు కారణమవుతాయి. గుండె అనారోగ్యానికి కారణమయ్యే చెడు కొలెస్ట్రాల్ పెరిగితే దానిని ఎలా తగ్గించుకోవాలో తెలుసుకుందాము.చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే ఫాస్ట్ ఫుడ్స్, ఇతర మాంసాహారాన్ని తినడం మానేయాలి.రోజూ ఆపిల్, సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ కూడా తొలగిపోతుంది.పెరుగు తీసుకోవాలి, ఐతే పెరుగును తక్కువ మోతాదులో తినాలి.మొలకలు రక్తంలో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి కాబట్టి వాటిని తినడం ప్రారంభించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం లేదా యోగా చేయాలి, సైక్లింగ్ లేదా నడక కూడా చేయవచ్చు.కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో వెల్లుల్లి కూడా ఉపయోగపడుతుంది.ఏదైనా పండు, కూరగాయలు మొదలైన వాటిలో రాక్ సాల్ట్ మిక్స్ చేసి తినాలి.కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే మెంతి నీరు కూడా తీసుకోవచ్చు.ఉదయం ఉసిరికాయ లేదా కలబంద రసం త్రాగవచ్చు.

## రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

హెల్త్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారం తీసుకోవడం ఎంత అవసరమో వేళకు భోజనం చేయడం, నిద్రించడం, వ్యాయామం చేయడం కూడా అంతే అవసరం. ఇక వీటితోపాటు రోజుకు తగినన్న నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే ఆయుర్వేద ప్రకారం గోరు వెచ్చని నీటిని తాగడం ఎంతో మంచిదని వైద్యులు చెబుతున్నారు. రోజూ సాధారణ నీటికి బదులుగా గోరు వెచ్చని నీటిని తాగితే అనేక ప్రయోజనాలు ఉంటాయని వారు అంటున్నారు. గోరు వెచ్చని నీటిని తాగితే పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చని, మనం అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటామని వారు చెబుతున్నారు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు గోరు వెచ్చని నీటినే తాగాలని వారు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రోజూ నిరంతరాయంగా గోరు వెచ్చని నీళ్లను తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

జీర్ణ సమస్యలు ఉండవు..

ఉదయం నిద్ర లేచిన వెంటనే సుమారుగా ఒక లీటర్ గోరు వెచ్చని నీటిని తాగాలి. ఒకేసారిగా తాగడం కష్టం అనుకుంటే నెమ్మదిగా ఒక గ్లాస్‌తో మొదలు పెట్టవచ్చు. క్రమంగా పరిమాణం పెంచుతూ పోవచ్చు. దీంతో రోజూ ఉదయాన్నే లీటర్ గోరు వెచ్చని నీటిని తాగడం అలవాటు అవుతుంది. ఇలా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగులు క్లీన్ అవుతాయి. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. మలబద్దకం ఉండదు. అలాగే గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో రోజంతా క్యాలరీలు ఖర్చవుతూనే ఉంటాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. కనుక అధిక బరువు తగ్గాలనే ప్లాన్ లో ఉన్న వారు రోజూ గోరు వెచ్చని నీటిని తాగితే ప్రయోజనం ఉంటుంది.

రక్త సరఫరా మెరుగు పడుతుంది..

గోరు వెచ్చని నీళ్లను తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. అలాగే



ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గోరు వెచ్చని నీళ్లను తాగితే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. దీంతో వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే శరీర ఉష్ణోగ్రత పెరిగి చెమట వస్తుంది. దీంతో చెమట ద్వారా శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.

శ్వాసకోశ సమస్యలకు చెక్..

దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు నిరంతరాయంగా గోరు వెచ్చని నీళ్లను తాగుతుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా గొంతు, ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన శ్లేష్మం కరిగిపోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి కనక కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆ నలుగురికి ఖేల్‌రత్న అవార్డులు ప్రకటించిన కేంద్రం




స్పోర్ట్స్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేత గుకేష్‌కు, షూటింగ్‌లో ఒలింపిక్స్ పతక విజేత మనుబాకర్‌కు, హాకీ క్రీడాకారుడు హర్మన్‌ప్రీత్‌సింగ్‌కు, పారా ఒలింపిక్స్ స్వర్ణ పతకం విజేత ప్రవీణ్ కుమార్‌కు ఖేల్‌రత్న అవార్డులు వరించింది. 17 మంది పారా అథ్లెట్లు సహా 32 మందికి అర్జున అవార్డులు, ఐదుగురికి ద్రోణాచార్య అవార్డులు దక్కాయి. ఈ నెల 17న ఖేల్‌రత్న అవార్డులను రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆస్ట్రేలియా ప్రధానిని కలిసిన టీమ్ ఇండియా.. వీడియో షేర్ చేసిన బీసీసీఐ



స్పోర్ట్స్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సిడ్నీ వేదికగా రేపు ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు జరగనుంది. ఈ టెస్ట్‌కు ముందు టీమ్ ఇండియా జట్టు ఆ దేశ ప్రధాని ఆంటోనీ అల్బనీస్‌ను కలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రా సహా టీమ్ మొత్తం బుధవారం ఆంటోనీ అల్బనీస్‌ను కలిసింది. టీమ్ ఇండియాతోపాటు ఆస్ట్రేలియా ఆటగాళ్లు సైతం వెళ్లారు. ఈ సందర్భంగా క్రికెటర్లతో ఆస్ట్రేలియా ప్రధాని ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది.

## కోలుకున్న కాంబ్లీ.. దవాఖాన నుంచి డిశ్చార్జి




స్పోర్ట్స్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): ఆరోగ్య సమస్యలతో గత వారం పుణెలోని ఓ దవాఖానలో చేరిన భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి కోలుకున్నాడు. మూత్రపిండాల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న అతడు.. పూర్తిస్థాయిలో కోలుకున్నాడని కాంబ్లీ ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తున్న డాక్టర్ వివేక్ త్రివేది తెలిపారు. బుధవారం సాయంత్రం కాంబ్లీ దవాఖాన నుంచి డిశ్చార్జి అయ్యాడు.

## రోహిత్ శర్మ రిటైర్ అయినా ఆశ్చర్యం లేదు: రవిశాస్త్రి



స్పోర్ట్స్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రాబోయే రోజుల్లో రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ నుంచి వీడ్కోలు తీసుకున్నా .. దాంట్లో ఆశ్చర్యం ఏమీ ఉండబోదని మాజీ కోచ్ రవి శాస్త్రి అన్నారు. శుభమన్ గిల్ లాంటి యువ క్రికెటర్లు ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లోని చివరి అయిదు ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ అత్యధికంగా 10 రన్స్ కూడా చేయలేకపోయాడు. రేపటి నుంచి ప్రారంభం అయ్యే సిడ్నీ టెస్టుకు ముందు ఇవాళ జరిగిన మీడియా సమావేశానికి రోహిత్ రాకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.టెస్టు కెరీర్‌పై రోహిత్ ఓ నిర్ణయం తీసుకుంటాడని, ఒకవేళ అతను రిటైర్ అయినా షాక్ అయ్యేది ఏమీ లేదని, ఎందుకంటే అతనే యువకుడిగా మారడం లేదన్నారు. శుభమన్ గిల్ గత ఏడాది 40 యావరేజ్‌తో బ్యాటింగ్ చేశాడని, అలాంటి ప్లేయర్ వృధాగా ఉన్నాడని, ఇలాంటి సందర్భంలో రోహిత్ రిటైర్ అయినా ఆశ్చర్యం లేదన్నాడు. ఆసీస్‌తో సిరీస్‌లో రోహిత్ తన ఫీట్ మూమెంట్‌తో ఇబ్బందిపడినట్లు రవిశాస్త్రి తెలిపాడు.ఒకవేళ సిడ్నీ టెస్టులో ఆడితే, అప్పుడు రోహిత్ ప్రత్యర్థి బౌలర్లను టార్గెట్ చేసి పరుగుల వరద సృష్టించాలన్నాడు. అయిదో టెస్టును గెలిచి, సిరీస్‌ను సజీవంగా ఉంచాలన్నాడు.

# ఓరుగల్లు ముద్దుబిడ్డ జీవాంజి దీప్తికి అర్జున అవార్డు




స్పోర్ట్స్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ జీవాంజి దీప్తికి అర్జున అవార్డు వరించింది. దీంతో జీవాంజి దీప్తితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, వరంగల్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. జీవాంజి దీప్తికి శుభాకాంక్షలు వెలువెత్తుతున్నాయి. ఈ నెల 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును జీవాంజి దీప్తి అందుకోనున్నారు. ఇవాళ కేంద్రం ప్రకటించిన జాతీయ క్రీడా అవార్డుల్లో జీవాంజి దీప్తికి చోటు దక్కింది. నలుగురికి ఖేల్‌రత్న, 32 మందికి అర్జున అవార్డులు, ఐదుగురికి ద్రోణాచార్య అవార్డులను కేంద్రం ప్రకటించింది.పారా ఒలింపిక్స్‌లో భాగంగా మహిళల 400 మీటర్ల T20లో ఫైనల్‌లో 55.82 సెకన్లలో లక్ష్యాన్ని ఛేదించి మూడో స్థానంలో నిలిచింది. ప్రపంచ రికార్డుతో కాంస్య పతకాన్ని సాధించింది. తెలంగాణకు తొలిసారిగా ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించి పెట్టింది. దీప్తి స్వస్థలం వరంగల్ జిల్లా కల్లెడ గ్రామం.

## హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ అల్టిమేటం..?

స్పోర్ట్స్ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నది. ఐదు మ్యాచల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆతిథ్య జట్టుతో తలపడుతున్నది. ఇప్పటికే సిరీస్‌లో టీమిండియా 1-2 తేడాతో వెనుకంజలో ఉన్నది. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు పలువురు సీనియర్ ఆటగాళ్లు ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నారు. టీమిండియా ఆటగాళ్ల ఆటతీరుపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆగ్రహంతో ఉన్నాడు. టీమిండియా ప్రదర్శన విషయంలో హెడ్‌కోచ్ గంభీర్‌పై బీసీసీఐ సైతం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తున్నది. హెడ్‌కోచ్‌కు చాంపియన్స్ ట్రోఫీ వరకు అవకాశం ఇచ్చినట్లు ఓ మీడియా నివేదిక పేర్కొంది. టీమిండియా ప్రదర్శన మెరుగుపడక పోతే గంభీర్‌పై చర్యలకు ఉపక్రమించే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది.ప్రమాదంలో కోచ్ పదవి..




బీసీసీఐ చెందిన ఓ అధికారి జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ 'టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఓ టెస్ట్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. జట్టు ప్రదర్శన మెరుగుపడకపోతే గంభీర్ స్థానం సైతం సురక్షితం కాదు' అంటూ సదరు అధికారి వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీకి పాక్‌తో పాటు యూఏఈ ఆతిథ్యం ఇవ్వనున్నది. ఐసీసీ ఇటీవల టోర్నీ షెడ్యూల్‌ని సైతం విడుదల చేసింది. టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుండగా.. మార్చి 9న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొనుండగా.. 15 మ్యాచులు ఆడతాయి. భారత జట్టు గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ దుబాయిలోనే జరుగుతాయి. మిగతా జట్ల మ్యాచులన్నీ పాక్‌లోనే జరుగుతాయి. ఈ టోర్నీ 19 రోజుల పాటు కొనసాగుతుంది.

### ఆటగాళ్లతో సమన్వయ లోపం..

గతేడాది జూలైలో గంభీర్ భారత జట్టు హెడ్‌కోచ్‌గా నియామకమయ్యాడు. అప్పటి నుంచి టీమిండియా తొమ్మిది టెస్టులు ఆడింది. ఇందులో టీమిండియా ఐదు మ్యాచులు ఓడి.. మూడింట గెలిచింది. ఇందులో ఒక మ్యాచ్ డ్రా అయ్యింది. దీంతో పాటు శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో కూడా భారత్ ఓటమి పాలైంది. గంభీర్ కంటే ముందు రాహుల్ ద్రవిడ్, రవిశాస్త్రి కోచ్‌లుగా పని చేసిన సమయంలో మంచి కమ్యూనికేషన్ ఉండేదని మీడియా నివేదిక పేర్కొంది. అయితే, ప్రస్తుతం జట్టులో ఉన్న చాలామంది ఆటగాళ్లు గంభీర్ నిర్ణయాలతో ఏకీభవించడం లేదని తెలుస్తున్నది. రోహిత్ శర్మ విషయంలోనూ ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. హిట్‌మ్యాన్ ఓ ఆటగాడిని ఎంపిక చేసినా.. పక్కన పెట్టినా అతన్ని ఎందుకు తీసుకుంటున్నాం.. ఎందుకు పక్కన పెడుతున్నామనే విషయంలో సదరు క్రికెటర్లతో వ్యక్తిగతంగా మాట్లాడుతానని చెప్పాడు. అయితే, రోహిత్ ఇటీవల మాట్లాడడం మానేసినట్లుగా సమాచారం.

### గంభీర్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు పగ్గాలు..?

ఛాంపియన్స్ ట్రోఫీ వరకు జట్టు ప్రదర్శన మెరుగుపడకపోతే గంభీర్ విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. హెడ్‌కోచ్‌గా గంభీర్ బీసీసీఐ ఫస్ట్ ఛాయిస్ కాదని ఆ అధికారి తెలిపారు. హెడ్‌కోచ్‌గా మాజీ దిగ్గజ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్‌ను హెడ్‌కోచ్‌గా నియమించాలని బీసీసీఐ ఆసక్తితో ఉందని.. గంభీర్ విషయంలో కేవలం 'రాజీ' పడిందని సదరు అధికారి పేర్కొన్నారు. మూడు ఫార్మాలకు కలిపి టీమిండియా హెడ్‌కోచ్‌గా విదేశీయులను సైతం తీసుకునే విషయంలో బీసీసీఐ ఇష్టపడడం లేదని.. కొన్ని బలవంత పరిస్థితులతోనే హెడ్‌కోచ్ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు.



# సినిమా న్యూస్

## ఫ్యాన్స్‌కు పూనకాలే బాలకృష్ణ డాకు మహారాజ్ దబిడి దిబిడి సాంగ్




మూవీ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ . ఎన్‌బీకే 109 గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.ఇందులో భాగంగా ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్ లాంచ్ చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా కాంబోలో సాగే స్టైలిష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను థమన్, వాగ్దేవి పాడారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశాడు.ఈ చిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా..శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## కాంచన-4లో నాయికగా పూజాహెగ్డే



మూవీ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): రెండేళ్లుగా మంచి విజయం కోసం నిరీక్షిస్తోంది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. గత ఏడాది ఈ భామ తెరపై కనిపించలేదు. సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉండాలని నిర్ణయించుకున్నానని, అందుకే కాస్త బ్రేక్ తీసుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ప్రస్తుతం ఈ భామ భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తమిళంలో దళపతి విజయ్, సూర్య చిత్రాల్లో నాయికగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఈ సినిమాలు తనకు బ్రేక్‌నిస్తాయని, నాయికగా తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది.తాజాగా ఈ అమ్మడు తమిళంలో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. రాఘవ లారెన్స్ 'కాంచన-4' చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని గత కొద్దినెలలుగా వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఆమె దాదాపుగా ఖరారయ్యారని తెలిసింది. ఇందులో పూజాహెగ్డే డెవిల్ రోల్‌లో నటించనుందని అంటున్నారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.

## గేమ్ ఛేంజర్'.. పాటల కోసమే రూ.75 కోట్లు



మూవీ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ): తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ సినిమాలంటేనే భారీ బడ్జెట్‌తో ఉంటాయి. స్టంట్స్‌కే కాదు సినిమాలో వచ్చే పాటల కోసం కూడా డబ్బులను కోట్లల ఖర్చు చేస్తుంటాడు శంకర్. అయితే శంకర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కియరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇండియన్ 2 వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు శంకర్. అయితే ఈ సినిమాకు పాటలకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమాలో కేవలం పాటల కోసమే రూ. 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో ఒక్కో పాటకు ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు వెల్లడించాడు. ఈ మూవీలోని ఫస్ట్ సింగిల్ జరగండి జరగండి సాంగ్‌కు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయగా.. 600 మంది డాన్సర్లు ఈ పాటలో పాల్గొన్నట్లు తెలిపింది. 13 రోజుల పాటు షూటింగ్ చేసిన ఈ సాంగ్‌లో. 70 అడుగుల ఎత్తయిన కొండ, విలేజ్ సెట్, అందుకు తగిన కాస్ట్యూమ్స్, అన్నింటినీ పర్యావరణహితమైన జనపనారతో తయారు చేసినట్లు ప్రకటించింది. సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా పాట కోసం 1000 మందికిపైగా జానపద కళాకారులు నృత్యం చేసినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచర్య కొరియోగ్రఫీలో వచ్చిన ఈ సాంగ్‌లో దేశంలోని వివిధ ప్రాంతల్లో ప్రసిద్ధి చెందిన గుస్సాడీ (ఆదిలాబాద్), చావ్ (పశ్చిమ బెంగాల్), ఘూమ్రా (ఒడిశా-మట్టిల్కల), తప్పెటగుళ్లు- (విజయనగరం), దురావా-(ఒడిశా) తదితర నృత్య కళలు ఇందులో కనిపించబోతున్నాయి.ఇండియన్ సినిమాలో ఇన్‌ఫ్రారెడ్ కెమెరాతో షూట్ చేసిన మొదటి చిత్రంగా గేమ్ ఛేంజర్ నిలిచింది. ఈ మూవీలోని 'నానా హైరానా' అనే సాంగ్ కోసం ఇన్‌ఫ్రారెడ్ కెమెరాను వాడినట్లు తెలిపారు. న్యూజిలాండ్‌లో ఈ పాట షూటింగ్ జరుపుకోగా.. వెస్ట్రన్ ,ఇండియన్ మ్యూజిక్‌తో ఈ సాంగ్ ఉండబోతుందని సమాచారం.అమెరికాలో నిర్వహించిన ప్రీరిలీజ్ వేడుకలో దోప్ సాంగ్ పాపులర్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కోవిడ్ సెకండ్ వేవ్‌లో చిత్రీకరించినట్లు తెలుస్తుంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వచ్చిన ఈ పాట కోసం రష్యాకు చెందిన 100 మంది ప్రొఫెషనల్ డ్యాన్సర్లను ప్రత్యేక విమానంలో తీసుకొచ్చి మరీ షూటింగ్ జరిపారు. రామోజీ ఫిలిం సిటీలో దాదాపు 8 రోజుల పాటు ఈ సాంగ్ షూటింగ్ జరిగినట్లు తెలుస్తుంది.అయితే ఈ నాలుగు పాటలే కాకుండా ఐదో పాట కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పాటను వెండితెరపై విడుదల చేయనున్నట్లు టాక్.

## 7 జీ బృందావన కాలనీ సీక్వెల్

మూవీ న్యూస్,02 జనవరి (క్రాంతి న్యూస్ ):రెండు దశాబ్దాల క్రితం హృద్యమైన ప్రేమకథా చిత్రంగా ప్రేక్షకుల్ని మెప్పించింది '7జీ బృందావన కాలనీ'. దీనికి సీక్వెల్‌గా '7జీ బృందావన కాలనీ-2' తెరకెక్కుతున్నది. ఏ.ఎం.రత్నం నిర్మాత. సెల్వరాఘవన్ దర్శకుడు. చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. తొలిభాగంలో తన నటనతో ఆకట్టుకున్న హీరో రవికృష్ణ సీక్వెల్‌లో మరోసారి తనదైన శైలిలో



మెప్పించడానికి సిద్ధమవుతున్నారని, ఆయన సరసన అనశ్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నదని మేకర్స్ తెలిపారు.బుధవారం నూతన ఏడాదిని పురస్కరించుకొని కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నేటి యువతరం అభిరుచులకు తగ్గట్టుగా సీక్వెల్‌ను రూపొందిస్తున్నామని, అప్పటి మ్యాజిక్‌ను రిపీట్ చేస్తామనే నమ్మకం ఉందని నిర్మాత ఏ.ఎం.రత్నం తెలిపారు. జయరామ్, సుమన్‌శెట్టి, సుధ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి యువన్‌శంకర్‌రాజా సాహిత్యాన్నందిస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####, ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com